క్లుప్తంగా

డీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ యెల్ల లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్, మ్యానప్రసాద్‌లు డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నూతన కమిటీ



కొత్త కమిటీని సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీరటి రాజం, యూత్ అధ్యక్షుడిగా మొడుసు రజనీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎండీ.హైమద్, మహిళా అధ్యక్షురాలిగా జులేఖ, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ కొండపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఇల్లందుల గీతాంజలి, నాయకులు అందె సుభాష్, కొండ రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి కిషన్, సీత్యానాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి ఎంపిక



సానియా బేగంను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

వేములవాడ అర్బన్: వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని ఎండీ సానియా బేగం మార్చి 2023 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో కేంద్ర విద్యాశాఖ ఏటా అందించే జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని గురువారం అభినందించారు.

గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా చందు

ముస్తాబాద్: తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లికి చెందిన నగునూరి చందును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోండి సత్యం, రాష్ట్ర కార్యదర్శిగా గుండెల్లి రాజులను నియమించారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న జీపీ పాలకవర్గ సభ్యులు

వీర్నపల్లి: భూక్య తండా గ్రామంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య తులసిరామ్ నాయక్, డైరెక్టర్ రమేశ్‌లను సర్పంచ్ గుగులోత్ భారతి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం సన్మానించారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, నియామకానికి సహకరించిన మంత్రి కేటీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. మండల రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పండుగల వేళ.. పస్తులేనా?

- ఉపాధిహామీ కూలీలకు 4 నెలలుగా అందని వేతనాలు



రోడ్డు పక్కన గడ్డి తొలగిస్తున్న కూలీలు

వేములవాడరూరల్: ఉపాధిహామీ కూలీలకు 4 నెలలుగా వేతనాలు అందడం లేదు. దసరా, బతుకమ్మ సమీపిస్తుండటంతో పండుగల వేళ పస్తులుండాల్సిందేనా అని వారు ఆవేదన చెందుతున్నారు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో రోజువారీగా దాదాపు 3 వేల మంది వరకు పని చేస్తున్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వం 4 నెలలుగా వేతనాలు జమ చేయడం లేదు. ఇప్పటికైనా స్పందించి, వేతనాలు మంజూరు చేయాలని కూలీలు కోరుతున్నారు.



సిరిసిల్ల సిద్దార్థ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



వేములవాడ: సర్కారు బడిలో..



చీకోడు అంగన్వాడీ కేంద్రంలో..

ముందస్తు బతుకమ్మ వేడుకలు



గంభీరావుపేట: బతుకమ్మ సంబురాలు



సిరిసిల్ల శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో..



సిరిసిల్ల: కుసుమ రామయ్య హైస్కూల్లో..

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం నుంచి సెలవులు ఉండటంతో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మలు పేర్చి, ఆడిపాడారు.

ముస్తాబాద్: చీకోడు అంగన్‌వాడీ కేంద్రంలో, ముస్తాబాద్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు బతుకమ్మ ప్రాధాన్యతను వివరించారు.

చందుర్తి: లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత, చందుర్తి ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మలను పేర్చి, ఆడిపాడారు. అనంతరం స్థానికంగా ఉన్న నీటి తొట్టిల్లో నిమజ్జనం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్: స్థానిక సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, ఇంగ్లిష్ యూనియన్, మాస్టర్ మైండ్స్, శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలల్లో విద్యార్థినులు గురువారం తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చారు. బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్ శైలజ, ప్రిన్సిపాల్ రాజు రెడ్డి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను సమీప వాగులో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యా సంస్థల్లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, అధ్యాపకులు బతుకమ్మలను పేర్చి, క్రీడా ప్రాంగణంలో ఆడిపాడారు. అలాగే, కేజీబీవీ, భీమునిమల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబురాలు జరిపారు.

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్, విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎంలు రామారావు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా హార్టికల్చర్ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. శివనగర్ కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్లో వేడుకలు జరిపారు. పాఠశాల పూర్వ విద్యార్థుల్లో కొందరు ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన సందర్భంగా వారిని సత్కరించారు. హెచ్‌ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గీతానగర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో టీచర్లు, విద్యార్థినులు బతుకమ్మలు పేర్చి, ఆడిపాడారు. ఇంగ్లిష్ యూనియన్, మహర్షి హైస్కూళ్లు తదితర ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ వేడుకలు జరిపారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మందుస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి, బతుకమ్మలను పేర్చి, ఆడిపాడారు.

వీర్నపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వీర్నపల్లి జిల్లా పరిషత్, మండల పరిషత్, అంబేడ్కర్ నగర్ పాఠశాలల్లో విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి, ఆడిపాడారు. హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తి, నిజామాబాద్, కొలనూర్, మర్తనపేట తదితర గ్రామాల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కొలనూర్‌లో భారీ బతుకమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి, నిమజ్జనం చేశారు.



కొలనూర్‌లో నిమజ్జనానికి తరలుతున్న బతుకమ్మ



అగ్రహారం డిగ్రీ కళాశాలలో..



వీర్నపల్లిలో..



విలాసాగర్ పాఠశాలలో..



ఓబులాపూర్ పాఠశాలలో..



ఎల్లారెడ్డిపేట: బతుకమ్మలతో విద్యార్థినులు



చందుర్తి స్కూల్లో బతుకమ్మల నిమజ్జనం

ఆరు గ్యారంటీలతో అధికారం ఖాయం

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ అవినీతి పాలనకు ఈ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో గడపగడపకూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో వచ్చే ఎన్నికల్లో అధికారం ఖాయమన్నారు. అవినీతి, కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి పందిర్ల లింగంగౌడ్, నాయకులు గంట బుచ్చాగౌడ్, రాజేందర్, బాబు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు ప్రజల్లో ఆదరణ

ముస్తాబాద్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలకు ప్రజల్లో ఆదరణ వస్తోందని ఆ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. పోతుగల్‌లో గురువారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయమన్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లాగౌడ్, నాయకులు రమేశ్, మోహన్‌రెడ్డి, రాజయ్య, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: ప్రచారం చేస్తున్న నాయకులు



పోతుగల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

దేశాయిపల్లి, మల్లాపూర్‌లలో ప్రచారం..

తంగళ్లపల్లి: మండలంలోని దేశాయిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, నాయకులు రాజు, సంజీవ్, బాలు, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

17న సీఎం కేసీఆర్ సభకు తరలిరండి

వీర్నపల్లి: సిరిసిల్లలో ఈ నెల 17న జరగనున్న సీఎం కేసీఆర్ సభకు తరలిరావాలని బీఆర్ఎస్ వీర్నపల్లి మండల ప్రధాన కార్యదర్శి అన్నారం అజయ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

గంభీరావుపేట: సిరిసిల్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని గంభీరావుపేట జెడ్పీటీసీ సభ్యురాలు కొమిరిశెట్టి విజయ కోరారు. గోరింటాల, రాజేశ్వర్‌రావునగర్ గ్రామాల్లో గురువారం ఇంటింటికీ వెళ్లి, మహిళలకు బొట్టు పెట్టి సభకు రావాలని పిలిచారు. సర్పంచ్‌లు కొలుముల అంజమ్మ, పిట్ల పావని, ఎంపీటీసీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరేందర్, పిట్ల బాబు తదితరులున్నారు.



బొట్టు పెట్టి పిలుస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు విజయ

ఇల్లంతకుంటలో మరుగుదొడ్లు నిర్మించాలి

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని యువజన సంఘాల మండల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో తాటి ఆకులతో మరుగుదొడ్డి ఏర్పాటు చేసి, నిరసన తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రానికి నిత్యం ఎంతోమంది వస్తారన్నారు. ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నాయకులు బొల్లారం ప్రసన్న, గజ్జల శ్రీనివాస్, బండారి రాజు, బోయిని రంజిత్, దండవేణి రజినీకాంత్, చొప్పరి వంశీ, చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తాటి కమ్మలతో మరుగుదొడ్డి ఏర్పాటు చేసి, నిరసన తెలుపుతున్న యువజన నాయకులు

చందుర్తి డీటీగా బాధ్యతలు

చందుర్తి: డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసిన ఆమె పదోన్నతిపై చందుర్తికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి బదిలీపై వేములవాడ రూరల్ మండలానికి వెళ్లారు.



బాధ్యతలు స్వీకరించిన డీటీ శ్రీలత

మూతపడిన బడిని తెరవాలి



సిరిసిల్ల అర్బన్: 10వ వార్డు ముష్టిపల్లిలో రెండేళ్ల క్రితం మూతపడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తెరవాలని కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికులతో కలిసి పాఠశాల భవనం ఎదుట నిరసన తెలిపారు. చిన్నారులు చదువుకు దూరమవుతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూళ్లలో రూ.వేలల్లో ఫీజులుండటం, రాజీవ్‌నగర్‌లోని బడి దూరం కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించడం లేదన్నారు. డీఈవో దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే బడిని తెరవాలని కోరారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి

బోయినపల్లి: చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభుదేశాయి అన్నారు. నర్సింగాపూర్ చెక్‌పోస్టును గురువారం పరిశీలించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని, అనుమానం వస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: వెంకట్రావుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా జగ్గారావుపల్లి, కొదురుపాక, వెంకట్రావుపల్లి, నీలోజిపల్లి, వరదవెల్లి, నర్సింగాపూర్, కొత్తపేట, మాన్వాడ, మల్లాపూర్‌లలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని సెస్ ఏఈ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

పరామర్శ



మూడపల్లి సర్పంచ్‌ను పరామర్శిస్తున్న వికాస్‌రావు

చందుర్తి: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబసభ్యులను బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు-దీప దంపతులు గురువారం పరామర్శించారు. అనారోగ్యానికి గురైన మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబును, కిష్టంపేటకు చెందిన ఉపసర్పంచ్ ఉగిలే శ్రీనివాస్ తల్లి మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ: వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది నాగుల సత్యనారయణ తల్లి కమలాబాయి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబసభ్యులను డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, సబ్ జడ్జి సట్టు రవీందర్, ఏపీపీ సదానందం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, కౌన్సిలర్ శంకర్, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

మూలవాగులో బతుకమ్మ ఏర్పాట్లు

వేములవాడ: స్థానిక మూలవాగులో బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు గురువారం ప్రారంభించారు. బతుకమ్మ తెప్పె చుట్టూ ఇసుక దిబ్బలను చదును చేశారు. నీటి ప్రవాహం వరకు ఎలాంటి చెత్తాచెదారం లేకుండా మహిళలు బతుకమ్మ ఆటాడుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు బతుకమ్మలను మూలవాగులో నిమజ్జనం చేశారు.



మూలవాగులో చదును పనులు